క్లుప్తంగా

ఎస్‌డీసీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు


స్కూల్లో డస్ట్‌బిన్స్ ఏర్పాటు కోసం ప్రైజ్ మనీని అందజేస్తున్న క్రీడాకారులు

చేవెళ్ల/మొయినాబాద్: చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లిలో స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో మహిపాల్‌రెడ్డి టీం మొదటి స్థానంలో, రవీందర్ టీం రెండో స్థానంలో, రాజేశ్వర్‌రెడ్డి టీం మూడో స్థానంలో నిలిచాయి. రాజేశ్వర్‌రెడ్డి టీం తమకు వచ్చిన ప్రైస్ మనీని స్కూల్‌లో డస్ట్‌బిన్ల ఏర్పాటుకోసం అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు రాజిరెడ్డి, శ్రీనివాస్, రాంరెడ్డి, మల్లారెడ్డి, రాఘవరెడ్డి, రవీందర్, రామకృష్ణ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


కరుణాకర్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి స్వాగతిస్తున్న కేటీఆర్

చేవెళ్ల/మొయినాబాద్: చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. శుక్రవారం షాబాద్‌లో జరిగిన రైతు ధర్నా కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీజేపీ సీనియర్ నాయకుడు కరుణాకర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెద్దల ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

లేమామిడిలో ఉచిత వైద్య శిబిరం


రక్తదానం చేస్తున్న యువకుడు

కేశంపేట: మండల పరిధిలోని లేమామిడిలో నిర్వహించిన ఉచిత వైద్య, రక్తదాన శిబిరం విజయవంతమైంది. లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 42 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అమనగల్లు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఆర్‌ఓ పాషా, అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, ఓంకారం, అంజయ్య, మన్మథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

యాచారం: హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు శుక్రవారం పీఎస్ పరిధి నక్కర్తమేడిపల్లి, నానక్‌నగర్, కుర్మిద్ద గ్రామాల్లో వాహనాలను తనిఖీలు చేశారు. సీఐ లిక్కి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఎస్‌ఐ తేజంరెడ్డి, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మహేశ్వరం: గట్టుపల్లి, కోళ్లపడకల్ గ్రామంలోని 33కేవీ సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ చక్రపాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గట్టుపల్లి, ఆకన్‌పల్లి గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కోళ్లపడకల్, పోరండ్ల, దుబ్బచర్ల, సుభాన్‌పూర్, లిల్లీపూర్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు సరఫరాకు అంతరాయం కలగనుందని వెల్లడించారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రానున్న రోజుల్లో రాజ్యం మనదే

- కార్యకర్తలు మొక్కవోని ధైర్యంతో నిలబడాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మొయినాబాద్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ

మొయినాబాద్: అధికారం ఉన్నా, లేకపోయినా కార్యకర్తలంతా మొక్కవోని ధైర్యంతో నిలబడాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన రైతు ధర్నాకు వెళ్తున్న కేటీఆర్, మాజీ మంత్రులు సబితారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు తదితరులకు మొయినాబాద్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. బాణసంచా పేల్చి సందడి చేశారు. మండల కేంద్రంలో గులాబీ జెండాను ఎగురవేశారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇంత అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో నిలబడితే రానున్న రోజుల్లో మనదే రాజ్యం అన్నారు. కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దని.. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహారెడ్డి, మహిళా విభాగం


మొయినాబాద్‌లో కేటీఆర్, సబితారెడ్డికి స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

జిల్లా అధ్యక్షురాలు స్వప్న, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాటి జగన్‌మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌లు దారెడ్డి వెంకట్‌రెడ్డి, రవుఫ్, డప్పు రాజు, సీనియర్ నాయకులు చిడిగిద్ద కృష్ణారెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, జయవంత్, షేక్ మహబూబ్, గణేష్‌రెడ్డి, నర్సింహ్మాగౌడ్, మాజీ సర్పంచ్‌లు సుధాకర్ యాదవ్, రాఘవరెడ్డి, మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు మాణిక్‌రెడ్డి, నాయకులు రవియాదవ్, సురేందర్‌గౌడ్, అంజిరెడ్డి, అంజయ్యగౌడ్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన నాయకులు

మొయినాబాద్ రూరల్: షాబాద్‌లో నిర్వహించిన రైతు ధర్నాకు మండల పరిధిలోని అజీజ్‌నగర్, కేతిరెడ్డిపల్లి, బాకారం, అమ్డాపూర్, హిమాయత్‌నగర్, ఎన్కెపల్లి, తోల్‌కట్ట, నక్కలపల్లి, కనకమామిడి నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వీరిలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, కొత్త మాణిక్‌రెడ్డి, బాకారం మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, అంజయ్యగౌడ్, రవియాదవ్, సుధాకర్‌యాదవ్, రైతులు, నాయకులు తరలివెళ్లారు.


మొయినాబాద్‌లో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న కేటీఆర్


సభకు హాజరైన జనం

క్రీడల్లో గెలుపోటములు సహజం


విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్

- మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్
- క్రికెట్ లీగ్ విజేతలకు బహుమతుల ప్రదానం

కేశంపేట: క్రీడల్లో గెలుపోటములు సహజమని మాజీ ఎంపీపీ ఎల్లగమోని రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లిలో శుక్రవారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేత జట్లకు బహుమతులు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతో పాటు క్రీడాల్లోను రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పల్లె నర్సింగ్‌రావు, శ్రీశైలంగౌడ్, వెంకటయ్య, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే విజయాలు

షాద్‌నగర్ రూరల్: సమష్టిగా రాణించే జట్లు విజయాలను సొంతం చేసుకుంటాయని మార్కెట్


షాద్‌నగర్ మినీ స్టేడియంలో విజేత జట్టుకు ప్రైజ్ మనీ అందజేస్తున్న మహ్మద్‌అలీఖాన్‌బాబర్

కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్‌అలీఖాన్‌బాబర్ అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన షా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరుబస్వం, ఎండీ ఇబ్రహీం, కబీర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టోర్నీ

ఆమనగల్లు: మండల పరిధి మాలెపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వివిధ క్రీడాపోటీలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా విజేతలకు ఎస్‌ఐ వెంకటేశ్, కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత, రచయిత తగుల్ల గోపాల్‌లు బహుమతులు అందజేశారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన లక్ష్మణ్, లింగమయ్య, మౌనికలను ఎస్‌ఐ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాములు, రవికుమార్, మైసయ్య, పరశురాంరెడ్డి, విక్రంరెడ్డి, రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం


చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

కడ్తాల్: గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తలారీ మల్లేశ్ ముదిరాజ్, వైస్ చైర్మన్‌గా కావలి చంద్రశేఖర్ ముదిరాజ్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజులు మర్యాద పూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఎస్‌ఐలకు..


ఆమనగల్లు: ఎస్‌ఐలతో సీఐ ప్రమోద్‌కుమార్

ఆమనగల్లు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పనిచేసిన యాదయ్య, తలకొండపల్లి ఠాణాలో ఏఎస్‌ఐగా విధులు నిర్వహించిన సీతారాంరెడ్డిలు ఎస్‌ఐలుగా పదోన్నతలు పొందారు. శిక్షణ పూర్తిచేసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు.. శుక్రవారం ఆమనగల్లు సీఐ కార్యాలయంలో సీఐ ప్రమోద్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఐ వారికి పదోన్నతి బ్యాడ్జీలు అందజేశారు. అనంతరం సన్మానించారు. కార్యక్రమంలో ఆమనగల్లు ఎస్‌ఐ వెంకటేశ్, తలకొండపల్లి ఎస్‌ఐ శ్రీకాంత్, ఏఎస్‌ఐ మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: ఎస్‌ఐగా పదోన్నతి పొందిన నిరంజన్‌ను శుక్రవారం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ తదితర నాయకులు పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ తులసీరాంనాయక్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు పాండు నాయక్, లాయక్‌అలీ ఉన్నారు

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

మర్పల్లి: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శాపూర్ జీపీలో రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను తుమ్మల సురేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంజీవరెడ్డి, నర్సాపూర్ తండా మాజీ సర్పంచ్ ధరమ్‌సింగ్, పార్టీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా భూముల సర్వే

- తహసీల్దార్ గౌతమ్‌కుమార్
- కొనసాగుతున్న భూముల సర్వే

మొయినాబాద్: రైతు భరోసా అమలులో భాగంగా మండల పరిధిలోని చిలుకూరు, అప్పోజీగూడ, వెంకటాపూర్, కేతిరెడ్డిపల్లి, చాకలిగూడ తదితర గ్రామాల్లో పర్యటించిన అధికారులు సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించారు. వెంచర్లు, ఫాంహౌస్‌లు, ప్లాట్లుగా మారిన భూములు, వ్యవసాయేతర కార్యకలాపాలు నిర్వహిస్తున్న స్థలాల సర్వేనంబర్లను గుర్తించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గౌతమ్‌కుమార్, ఏఓ అనురాధ, ఆర్‌ఐలు సుజిత్‌రెడ్డి, రోజ, ఏఈఓలు సునీల్, కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రైతు భరోసా

మొయినాబాద్ రూరల్: అర్హులైన రైతులందరికీ భరోసా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి, చాకలిగూడలో శుక్రవారం పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు పండిస్తున్న పంటలతో పాటు బీడు భూములు, ఫామ్‌హౌస్‌లు తదితర వాటిని క్షుణంగా పరిశీలిస్తున్నామన్నారు. లేఅవుట్‌లు, రోడ్లు, క్రికెట్ గ్రౌండ్‌లు, ఫామ్‌హౌస్ వివరాలు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి, ఆర్‌ఐ సుజిత్‌రెడ్డి, ఏవోలు సునీల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మొయినాబాద్: చిలుకూరులో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న అధికారులు


మొయినాబాద్ రూరల్: పొలాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్

బాబోయ్ కోతులు

శివారు గ్రామాల్లో వానరాల బెడద

అబ్దుల్లాపూర్‌మెట్: కోతుల చేష్టలు చూడటానికి బాగానే ఉన్నా.. వాటి ఆగడాలను భరించలేక నగర శివారు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గుంపులుగా సంచరిస్తూ ఇళ్లపైకి పందిరి వేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి నానాభీబత్సం చేస్తూ.. భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడులకు పాల్పడుతూ హడలెత్తిస్తున్నాయి. కొంత కాలంగా వానరులతో ఇబ్బంది పడుతున్నప్పటికీ.. సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని బాధిత గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం కోతుల చేష్టలతో ఇక్కట్లు పడుతున్నామని మండల పరిధి అబ్దుల్లాపూర్, లష్కర్‌గూడ, కవాడిపల్లి వాసులు వాపోతున్నారు. ఇంట్లో ఉండాలన్నా.. వెలుపలకి రావాలన్నా భయంగా ఉందని, కోతుల బెడద నుంచి తప్పించాలని కోరుతున్నారు.


అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఓ ఇంటి వద్ద కోతులు

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

- మండల ప్రత్యేకాధికారి రామారావు
- గ్రామాల్లో కొనసాగుతున్న పథకాల అమలు సర్వే

షాద్‌నగర్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి రామారావు సూచించారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద, ఎలికట్ట గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. వీటిని అర్హులందరికీ అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సీలాల్, పంచాయతీ కార్యదర్శులు బాసిత్, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.


షాద్‌నగర్ రూరల్: సర్వే వివరాలు తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి రామారావు

కేశంపేటలో..

కేశంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల్లో అర్హులందరికీ లబ్ధి జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి రాజారాత్నం అన్నారు. అల్వాల, కేశంపేట గ్రామాల్లో జరుగుతున్న ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల క్షేత్ర స్థాయి పరిశీలనను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఏఓ శిరీష, ఏపీఓ అజీజ్, ఎంపీఓ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే పథకాలు

మొయినాబాద్ రూరల్: ప్రభుత్వ పథకాలు అర్హులకే అందేలా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోందని ఎంపీడీఓ సంధ్య అన్నారు. పలు గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను శుక్రవారం ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. రేషన్ కార్డుల కోసం 1,319 దరఖాస్తులు చేసుకోగా, ఆన్‌లైన్‌లో 941 అప్లికేషన్లు ఉన్నాయని తెలిపారు. వీటిని పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. ఈ నెల 20వ తేదీ లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.


కేశంపేట: సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి రాజరాత్నం


మొయినాబాద్ రూరల్: కేతిరెడ్డిపల్లిలో రేషన్ దరఖాస్తుల పరిశీలన నిర్వహిస్తున్న అధికారులు

ఓటీఎస్‌ను వినియోగించుకోండి

సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా

ఆమనగల్లు: డీసీసీబీ బ్యాంకులు, పీఏసీఎస్‌ల ద్వారా దీర్ఘకాలిక రుణాలు పొందిన రైతులు ఏకకాల రుణ పరిష్కార పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా సూచించారు. పట్టణంలోని సింగిల్‌విండో కార్యాలయంలో శుక్రవారం డీసీసీబీ ఆమనగల్లు శాఖ మేనేజర్ గోపాల్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీసీబీ ఏకగ్రీవ తీర్మానం మేరకు ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధి పీఏసీఎస్‌ల ద్వారా రుణాలు పొందిన మొండి బకాయిదారులు 'వన్‌టైమ్ సెటిల్‌మెంటు పథకాన్ని' సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనికి 2018 మార్చి 31 నాటికి రుణం తీసుకున్న వారు అర్హులను పేర్కొన్నారు. ఈ స్కీం దీర్ఘకాలిక రుణఖాతాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు. ఫిబ్రవరి 15 లోపు ఈ పథకం ద్వారా రుణాలు చెల్లించి, కొత్తగా రుణాలు పొందాలని సూచించారు. సమావేశంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డీసీసీబీ సూపర్‌వైజర్ రాజు, సీఈఓ దేవేందర్, సిబ్బంది, అల్లాజీ, పద్మాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్ గుప్తా తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మేయర్ పారిజాత అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధి 16వ డివిజన్ బాలాపూర్ గ్రామం 15వ డివిజన్‌లోని సీపీ ఎస్‌ఆర్‌కాలనీ, గ్రీన్‌సిటీ, సీతాహోమ్స్, 24వ డివిజన్ జయశంకర్ కాలనీలో సీసీరోడ్ల నిర్మాణ పనులతో పాటు అల్మాస్‌గూడ 26వ డివిజన్ శ్రీశ్రీహోమ్స్ కాలనీలో ఓపెన్ జిమ్‌ను స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం 31వ డివిజన్ బాలాజీనగర్ కాలనీలో రేషన్ కార్డుల వెరిఫికేషన్‌ను ఆర్‌ఓ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌ఇబ్రాం శేఖర్, ఫ్లోర్ లీడర్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు రాంరెడ్డి, రామిడి కవిత, ఎర్ర జైహింద్, శశిధర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ బాధితులకు అండగా ఉంటాం

- రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం
- సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య

కందుకూరు: ఫ్యూచర్ సిటీలో భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య అన్నారు. వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని చెప్పారు. శుక్రవారం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఫ్యూచర్ సిటీ రహదారిలో భూములు కోల్పోతున్న తిమ్మాపూర్, అగర్‌మియాగూడ, లేమూరు గ్రామాల్లో పర్యటించి, రైతుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. బహిరంగ మార్కెట్‌లో ఎకరా భూమి ధర రూ.4 నుంచి రూ.6 కోట్లు పలుకుతుందని, ప్రభుత్వం మాత్రం కేవలం రూ.60 నుంచి రూ.70 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకొందామని చూస్తుందని విమర్శించారు. ఎలాంటి నోటీసులు లేకుండా గ్రామసభలు ఏర్పాటు చేసి, పోలీసు బందోబస్తు మధ్య భూ సర్వేలు చేపట్టడం తగదన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అవసరమైతే బాధితులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుమార్, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గణేశ్, పార్టీ మహేశ్వరం మండల కార్యదర్శి శేఖర్, ఆమనగల్లు కార్యదర్శి శివశంకర్, శ్రామిక మహిళా విభాగం జిల్లా కార్యదర్శి కవిత, రైతులు పాల్గొన్నారు.


అగర్‌మియాగూడలో రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

మంచాల: క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య అన్నారు. ఆటల్లో గెలుపు, ఓటములు సమానమని, నేటి ఓటమి రేపటి గెలుపునకు నాంది కావాలని సూచించారు. మండల పరిధి ఆరుట్ల గ్రామంలో డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేత జట్లకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. టోర్నీలో 32 జట్లు పాల్గొనగా, ప్రథమ స్థానంలో శ్రీరామ్ జట్టు, ద్వితీయంగా చండీశ్వర్ యూత్‌లు నిలిచాయి. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుగ్గరాములు, యూసుఫ్ అలీ, బుచ్చయ్య, గోపాల్, రవి, బీరప్ప, అంజయ్య, అశోక్, గణేశ్, శ్రావణ్, ఐలయ్య, జంగయ్య పాల్గొన్నారు.